మన నెల్లూరు
ప్రజాతీర్పు
అక్షరమే ఆయుధం
తెలుగు దినపత్రిక
MSR TV NEWS CHANEL - 24/7
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా
మంగళవారం 27 ఫిబ్రవరి 2024

# హిందూ దేవాలయాల పవిత్రతను కాపాడండి

- భా.జ.పా జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి



**బుచ్చిరెడ్డిపాళెం ఫిబ్రవరి 26 ప్రజా తీర్పు**

బుచ్చిరెడ్డిపాళెం మండల భా.జ.పా అధ్యక్షుడు గండి.రఘురామయ్యతో కలసి భా.జ.పా జిల్లా అధ్యక్షులు శీపారెడ్డి.వంశీధర్ రెడ్డి బుచ్చిరెడ్డిపాళెం లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మల్లికార్జున స్వామి సమేత కామాక్షితాయి అమ్మవార్ల దేవస్థానంను దర్శించి స్వామి,అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది.అనంతరం ఆలయ ప్రాంగణంలోని మరుగుదొడ్లను,మంచినీటి మిగతా 5లో...

# అభివృద్ధి పనులను పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రిదే..

## వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి



**పొదలకూరు ఫిబ్రవరి 26 ప్రజా తీర్పు:**

రాష్ట్రంలో ప్రజలకిచ్చిన హామీల మేరకు సంక్షేమ కార్యక్రమాలను పూర్తిస్థాయిలో అమలుచేసి, వివిధ అభివృధి పనులను చేపట్టి పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డికే దక్కిందని , రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. తొలుత పొదలకూరు మండలం మొగళ్లూరు గ్రామంలో మండల ప్రజాపరిషత్ నిధులు 8 లక్షల రూపాయలతో నిర్మించిన జల శుద్ది కేంద్రాన్ని (వాటర్ ప్లాంట్ ను) ప్రారంభించారు. అనంతరం పులికల్లు గ్రామంలో 21.50 లక్షల రూపాయలతో సైడ్ కాలువలు ప్రారంభించారు. 96 మంది లబ్ధిదారులకు 124 ఎకరాల అసైన్మెంట్ పట్టాలు పంపిణీ చేసారు.137 మంది లబ్దిదారులకు ఇళ్ళ పట్టాల పంపిణీ చేసారు. మిగతా 4లో...

### శ్రీశ్రీశ్రీ ఇరుకళల పరమేశ్వరి దేవస్థానంలో

# అభివృద్ధి నిర్మాణ పనులకు ఎంపీ శంకుస్థాపన



**నెల్లూరు ఫిబ్రవరి 26 ప్రజాతీర్పు**

తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ ద్వారా విడుదలైన నిధులతో ప్రాకార మహా మండపము, దేవస్థానం చుట్టుప్రక్కల ఫ్లోరింగ్, దేవస్థాన ప్రధాన ముఖద్వారము పునర్నిర్మాణము, అభివృద్ధి నిర్మాణ కార్యక్రమాలకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి సోమవారం సాయంత్రం శంకుస్థాపన చేయడం జరిగింది. శ్రీశ్రీశ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం చైర్మన్ రావు శ్రీనివాసరావు (ఆర్.యస్.ఆర్) అధ్యక్షతన దేవస్థానం అభివృద్ధి మిగతా 2లో...

# కట్టువపల్లిలో వైసీపీ నేతల అరాచక పర్వం

ప్రశాంతంగా సాగిపోతున్న బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ
అడుగడుగునా రెచ్చగొట్టే ప్రయత్నం

4లో...

# జగనన్నకు చెబుదాం అర్జీలపై ప్రత్యేక దృష్టి



సారించి,సత్వరమే పరిష్కరించాలని
జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ వికాస్ మర్మత్

**నెల్లూరు, ఫిబ్రవరి 26 ప్రజా తీర్పు**

జగనన్నకు చెబుదాం (స్పందన) అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి, సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ వికాస్ మర్మత్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో డిఆర్ఓ లవన్న, జడ్పీ సీఈవో కన్నమ నాయుడు, డిపిఓ సుస్మితతో కలిసి జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి వినతి పత్రాలను ఇన్చార్జి కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్నకి చెబుదాం (స్పందన) కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చే అర్జీలను నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జరుగుతున్న స్పందన కార్యక్రమంలో అందుకున్న విజ్ఞప్తులకు నాణ్యమైన పరిష్కారాలు అందించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల నుండి విజ్ఞప్తులు వచ్చినపుడు సకాలంలో విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జగనన్నకి చెబుదాం (స్పందన) కార్యక్రమం లో వచ్చే ప్రజా సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అవసరమైతే వ్యక్తిగతంగా తనిఖీ చేసి సంతృప్తికరంగా పరిష్కార మార్గం చూపించాలన్నారు. ప్రతి అర్జీ పరిష్కారానికి నిర్దిష్ట గడువు ఉందని, అర్జీదారులు కూడా ఈ విషయాన్ని గమనించి అధికారులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి సాంబశివారెడ్డి, డిఎంహెచ్వో పెంచలయ్య, డిసిహెచ్ఎస్ రమేష్ నాథ్, హౌసింగ్,మెప్మా ఐసిడిఎస్ పిడిలు నాగరాజు,రవీంద్ర, హేనా సుజన్, బీసీ, ఎస్సీ వెల్ఫేర్ అధికారులు వెంకటయ్య, రమేష్, సమగ్ర శిక్ష ఏపీసి ఉషారాణి తదితర జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఆధార్ సెంటర్లో నిలువ దోపిడీ




ఆధార్ డౌన్లోడ్కు రెండు రెండు వందలకు పైగా వసూళ్లు
లబోదిబోమంటున్న పేదవారు
చర్యలు చేపడతామన్న ఎంపీడీవో రాజ్యలక్ష్మి

**బుచ్చిరెడ్డిపాలెం ఫిబ్రవరి 24 ప్రజా తీర్పు**

పేద మధ్యతరగతి వారు ఆధార్లో దోషాలను సరి చేసుకునేందుకు ఆధార్ సెంటర్ కు వెళుతూ ఉంటారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధార్ అప్డేట్ కు సంబంధించి అనేక రకాల ఫీజులను వసూలు చేసేలా ఆయా ఆధార్ సెంటర్ లకు సూచనలు చేసింది. అయితే బుచ్చిరెడ్డిపాలెంలో ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో ఉన్న ఆధార్ కేంద్రం పేద మధ్యతరగతి వారి ని దోచుకుంటుంది. ఆధార్ సెంటర్లో అప్డేట్ సంబంధించి రుసుము ఎంత వసూలు చేయాలని పట్టిక లేకపోవడంతో ఇష్టారాజ్యంగా వసూళ్లు చేస్తున్నారు. పేరులో అక్షర దోషాలు, ఫోన్ నెంబర్ మార్పు, అడ్రస్సు మార్పు, ఇలా అనేక సమస్యలతో పేదవారు ఆధార్ సెంటర్కు వెళుతూ ఉంటారు. వేలిముద్రలు పడకపోవడం కంటి స్కాన్ సరిగా జరగకపోవడం అనేక సమస్యలు ఉన్నవారు ఆధార్ సెంటర్ కు వెళ్తున్నారు. ఆధార్ సెంటర్లో ఓ అప్లికేషన్ పై నిర్వాహకులు సంతకాలు పెట్టి ఎంక్వయిరీ పూర్తి చేసినట్లు ఆధార్ అప్డేట్ చేస్తున్నారు. అప్డేట్ కోసం 50 నుండి 100 రూపాయల వరకు వసూలు చేసేలా ప్రభుత్వం నిర్వాహకులకు అవకాశం ఇచ్చింది. అయితే నిర్వాహకులు 200 నుండి 400 వరకు వస్తువులు చేస్తూ పేద మధ్యతరగతి వారి నడ్డి విరుస్తున్నారు. ఇదేమిటని అడిగే వారే లేకపోవడంతో వారి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. ఎంపీడీవో కార్యాలయంలోనే ఇంత జరుగుతుండడంతో చర్యలు తీసుకోకపోవడం పై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ విషయమై ఎంపీడీవో రాజ్యలక్ష్మి వివరణ కోరగా తప్పనిసరిగా నిబంధనల మేరకే రుసుము వసూలు చేయాలని ఆపై ఎవరైనా వసూలు చేస్తే వారిపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని హెచ్చరించారు.

# అర్హులైన డప్పు కళాకారులు అందరికీ ఐదువేలు రూపాయలు పెన్షన్ ఇవ్వాలి

**కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి**

**అనంతసాగరం ఫిబ్రవరి 26 ప్రజా తీర్పు**

మండలంలోని డప్పు కళాకారులందరూ డప్పు కళాకారుల సంఘం ఆధ్వర్యంలో డప్పు లు వాయించుకుంటా బస్టాండ్ సెంటర్ నుండి ఎంపీడీఓ కార్యాలయం వరకు ర్యాలీ గా వెళ్లి ఎంపీడీఓ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించి, ఎంపీడీఓకి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా డప్పు కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి తల్లు సీనయ్య మాట్లాడుతూ అనేకమంది డప్పు కళాకారులు పేదరికంలో నివసిస్తున్నారని వారికి ఎలాంటి జీవన ఉపాధి లేక కేవలం డప్పు కళ నమ్ముకుని జీవిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డప్పు కళాకారులకి మూడు వేల రూపాయలు పెన్షన్ ఇస్తుందని నిత్యవసర వస్తు ధరలు పెరగడం వల్ల అలాగే వైద్య ఖర్చులకోసం ఆ డబ్బులు చాలడం లేదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాదిరిగా మన రాష్ట్రంలో కూడా డప్పు కళాకారులకు 5000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలన్నారు. పోయిన సంవత్సరం పెన్షన్ కోసం అప్లై చేసినవారికి ఇంతవరకు పెన్షన్ రాలేదని వెంటనే అప్లై చేసిన వారి కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. %జ×ుఖ% అనంతసాగరం మండల కార్యదర్శి అన్వర్ బాష మాట్లాడుతూ అనేకమంది డప్పు కళాకారులకు వయస్సు ఉన్న ,ఆధార్ కార్డులో




తక్కువ వయస్సు ఉండడంవల్ల అనేకమంది డప్పు కళాకారులు పెన్షన్ కు దూరం అవుతున్నారన్నారు. ఈ సమస్యను అధికారులు పరిష్కరించి అర్హులైన డప్పు కళాకారులందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డప్పు కళాకారుల సంఘం అనంతసాగరం మండల కార్యదర్శి పెనమలూరు సుందరయ్య ,కాకుమూరి జకరయ్య, గాంధీ ,ప్రసాద్ పెంచలయ్య మరియు ఆయా గ్రామాల డప్పు కళాకారులు పాల్గొన్నారు.

## మరమ్మత్తులు చేయించి ప్రమాదాలు నివారించండి



**బుచ్చిరెడ్డిపాలెం ఫిబ్రవరి 26 ప్రజా తీర్పు**

బుచ్చిరెడ్డిపాలెం జొన్నవాడ వెళ్లే మార్గంలో పెనుబల్లి సమీపంలో రోడ్లు మరమ్మతం గుర్రై అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టాలని గ్రామ సర్పంచి ఓడ పెంచలయ్య అధికారులను డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఎండిఓ ఆధ్వర్యంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో పలువురు సర్పంచులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై సర్పంచులు అధికారులు నిలదీశారు. గ్రామాలలో చేతిపంపులు మరమ్మత్తులు గుర్రైనప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. పెనుబల్లి సాల్మన్ పురం తదితర ప్రాంతాల్లో రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రముఖ దేవస్థానం జొన్నవాడ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి ఆలయానికి కొంత దూరంలోనే పెద్ద పెద్ద గుంటలో ఉండడం పై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. కనీసం తాత్కాలిక మరమ్మత్తులైన చేయించి రాకపోకలకు అంతరాయం లేకుండా ప్రమాదాలు నివారించాలని వారు డిమాండ్ చేశారు. పలువురు అధికారులు సమావేశానికి డుమ్మ కొట్టడంపై ఎంపీడీవోని సర్పంచులు నిలదీశారు.

## వేమిరెడ్డి దంపతులతో పుట్టా దంపతులు

**జొన్నవాడ దేవస్థాన మాజీ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు**



**బుచ్చిరెడ్డిపాలెం ఫిబ్రవరి 26 ప్రజా తీర్పు**

జొన్నవాడ దేవస్థాన మాజీ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు ఆయన సతీమణి బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ 13వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీకాంతమ్మ సోమవారం రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. స్వీట్లు తినిపించి పలు అంశాలపై చర్చించుకున్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఏ పార్టీలో చేరితే ఆయన అడుగుజాడల్లో వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్టు పుట్టా పేర్కొన్నారు.

## ఘనంగా రైల్ అండర్ పాస్ ప్రారంభోత్సవం



**గూడూరు ఫిబ్రవరి 26 ప్రజాతీర్పు**

గూడూరు పట్టణ పరిధిలోని దివి పాలెం నందు ఏర్పాటుచేసిన గూడూరు-చిల్లకూరు రైల్ అండర్ పాస్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని దేశా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. దేశం మొత్తం మీద 1500 రైల్ అండర్ పాస్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రధాని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. అందులో భాగంగా దివి పాలెంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రైల్వే అధికారులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో జీవీఎస్ శంకరయ్య పాఠశాల విద్యార్థులు అలరించారు. సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం ఎల్ఈడి స్క్రీన్ పైన నరేంద్ర మోడీ ప్రత్యక్ష ప్రసారాన్ని విద్యార్థులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో దివి పాలెం నాయకులు పిట్టి నాగరాజు , రైల్వే సర్కిల్ ఇన్స్పెక్టర్ భుజంగన్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతానికి గుర్రై పెయింటర్ మృతి

**- మరొకరికి గాయాలు.**



**గూడూరు ఫిబ్రవరి 26 ప్రజాతీర్పు**

గూడూరు పట్టణంలోని సనత్ నగర్ ప్రాంతంలో ఓ నుతన భవనం వద్ద పెయింట్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతనికి గుర్రై పెయింటర్ మృతి,మరొకరికి గాయాలు అయినా సంఘటన చోటచేసుకుంది.స్థానికుల కథనం మేరకుగూడూరు మసీదు వీధి ప్రాంతానికి చెందిన పెయింటర్ అబ్జల్(53) , అల్లబాక్షు లు నూతన భవనం వద్ద పెయింట్ పనులు నిర్వహిస్తున్నారన్నారు. ప్రమాదవశాత్తు మిద్దె మీద ఉన్న 11 కె.వి విద్యుత్ వైర్లు తగిలి అబ్జల్(53) మృతి చెందాడు. అల్లా బక్షు కిగాయాలయ్యాయి. ఇద్దరినీ గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు.మృతునికి భార్య, ఒక కుమార్తె ఉన్నారు. ఈ మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వైభవంగా విగ్రహ ప్రతిష్ట



**గూడూరు ఫిబ్రవరి 26 ప్రజాతీర్పు**

గూడూరు రూరల్ మండలం పరిధిలోని మేకనూరు గ్రామంలో గ్రామ పెద్దలు, దేవస్థాన కమిటీ మెంబర్ల సాకారంతో త్రి లింగేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం శివలింగ ప్రతిష్ట,కలిశ స్థాపన, హోమాలు, కుంభాభిషేకం వంటి కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ మేరీగ మురళీధర్ వైఎస్ఆర్సిపి నాయకులు గొర్ల విజయరమేష్, ఎన్ కృష్ణయ్య,తిరుపాలయ్య, శ్రీనివాసులు,పి రమణయ్య సాదరంగా ఆహ్వానిం చారు.అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, పూజ కార్యక్రమాలు నిర్వహించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

### శ్రీశ్రీశ్రీ ఇరుకళల పరమేశ్వరి దేవస్థానంలో

# అభివృద్ధి నిర్మాణ పనులకు ఎంపీ శంకుస్థాపన



(మొదటిపేజీ తరువాయి)

నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి శ్రీశ్రీశ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం చైర్మన్ రావు శ్రీనివాసరావు(ఆర్. యస్. ఆర్ ) అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దేవస్థానం అభివృద్ధి నిర్మాణ పనులకు గత టిటిడి చైర్మన్, ప్రస్తుత రాజ్యసభ సభ్యులు వై వి సుబ్బారెడ్డితో సంప్రదించి నిధులు మంజూరు చేయించిన దేవస్థానం చైర్మన్ ఆర్ ఎస్ ఆర్ ను అభినందిస్తున్నామన్నారు. నేడు టిటిడి ఆధ్వర్యంలో శ్రీవాణి ట్రస్ట్ ద్వారా విడుదలైన రూ.98,85000ల నిధులతో దేవస్థానం అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కువ్వాకొల్లు విజయలక్ష్మి, నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, మాజీ ఎన్ డి సి సి బి అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ జే. శ్రీనివాస్, నగర వైసిపి అధ్యక్షులు సన్నపురెడ్డి పెంచల్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, ఏపీ స్టేట్ ఎంఎస్ఎంఈ డైరెక్టర్ పాశం శ్రీనివాస్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఒట్టూరు సుధాకర్ యాదవ్, శ్రీ ఇరుకళల పరమేశ్వరి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు కే పెంచలమ్మ, పి రాములమ్మ, ఆర్ రమాదేవి, కట్టా చిన్న, దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి బి మల్లికార్జున్ రెడ్డి, శ్రీ రాజరాజేశ్వరీ దేవస్థానం చైర్మన్ గూడంశెట్టి దొరబాబు, క్లస్టర్ అధ్యక్షులు బెజవాడ మేఘనాథ్ సింగ్, కార్పొరేటర్లు మూలే విజయభాస్కర్ రెడ్డి, షేక్ సత్తార్, తాళ్లూరి అవినాష్, మొయిల్ల గౌరీ, యాకసిరి వాసంతి శరత్చంద్ర, దాసరి అమృత రాజేష్, సయ్యద్ మొబీనా, వైఎస్ఆర్సిపి పార్టీ స్వర్ణ వెంకయ్య, లంక రామ శివారెడ్డి, చెన్నారెడ్డి నవీన్ కుమార్ రెడ్డి, యేసు నాయుడు, సిహెచ్ హరిబాబు యాదవ్, బట్టేపాటి నరేంద్ర రెడ్డి, సన్నపురెడ్డి వెంకటసుబ్బారెడ్డి, పిండి సురేష్, మంగళపూడి శ్రీకాంత్ రెడ్డి, వేలూరు శ్రీధర్ రెడ్డి, టీవీఎస్ కమల్, చెన్నారెడ్డి హరిచంద్ర రెడ్డి, షేక్ నవాబ్ జాన్, ఉడతా మురళి యాదవ్, నీళ్ల సునీల్ యాదవ్, సురేందర్ రెడ్డి, అలగల ప్రభాకర్, ఏ వినోద్ కుమార్ రెడ్డి, పుల్లూరు చంద్రమౌళి, సిహెచ్ సూరిబాబు, తురకా సూరిబాబు, అయిరెడ్డి సుబ్బారెడ్డి ,బోయిల్ల ఆదిరెడ్డి, ముత్తంగి రామయ్య, బెల్లంకొండ వెంకయ్య, సిహెచ్ మధు, కొండేటి నరసింహారావు, దేవస్థానం సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సతీమణి ఎన్నికల ప్రచారం



**గూడూరు ఫిబ్రవరి 26 ప్రజాతీర్పు**

బాబు షూరిటి - భవిష్యత్ కి గ్యారెంటీ ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో బాగంగా గూడూరు పట్టణం మాయాబజార్ వీధి ప్రాంతం నందు స్థానికులు కోడిపర్తి శ్రీధర్,పురిని దయాకర్ గార్లు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ బాబు షూరిటీ భవిష్యత్తు కి గ్యారెంటీ కరపత్రాలను అందిస్తున్న మాజీ శాసన సభ్యులు & నియోజకవర్గ అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ సతీమణి శ్రీమతి సంధ్యా రాణి ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు,జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య,వాటంబేటీ శివకుమార్,యదనపర్తి జనార్దన్ రెడ్డి,గాయం రమణయ్య,అమరయ్య నాయుడు,పల్లి కోటేశ్వరరావు, అలిహేస్సేన్,మహిళలు గుండాల లీలావతి,మట్టం శ్రావణి రెడ్డి,గుండాల భారతి, కోడిపర్తి కల్పన,దాసరి శైలజ,విజయమ్మ,నెలటూరు సుప్రజ, సుధా, లక్ష్మి, రేవతి యువత తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నారాయణను కలిసిన పాశిం సునీల్ కుమార్



**గూడూరు ఫిబ్రవరి 26 ప్రజాతీర్పు**

ఉమ్మడి నెల్లూరు జిల్లా టిడిపి సీనియర్ నాయకులు,టిడిపి మాజీ మంత్రి నారాయణ ను కలిసిన, గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్.రెండురోజులు క్రితం టీడీపీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ నారా చంద్రబాబు నాయుడు, మొదటి విడతలో 94 మంది ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించడం జరిగింది.గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ పాశం సునీల్ కుమార్ పేరు ప్రకటించడం తో, ఈరోజు మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ను కలిసి ఆశీస్సులు ఇవ్వాలని కోరిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్. మీ లాంటి పెద్దల సహాయ సహకారాలు ఎప్పటికి నాకు ఉండాలని, మాజీ మంత్రి నారాయణ ను కోరడం జరిగింది. అలాగే పెద్దలు సోమిరెడ్డి, తిరుపతి జిల్లా టీడీపీ అధ్యక్షులు నరసింహ యాదవ్, పెద్దలు కొండేపాటి గంగాప్రసాద్, పెంచలకోన మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ తానంకి నానాజీ లాంటి వారి సహకారం తోనే, నిత్యం ప్రజలతో మమేకమై ఉన్న నన్ను గూడూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గా టీడీపీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడం చాలా సంతోషం గా ఉందన్నారు. ఆ సందర్బంగా ఈరోజు పెద్దలు మాజీ మంత్రి నారాయణ ను కలవడం జరిగిందన్నారు.మాజీ మంత్రి నారాయణ ను కలిసిన వారిలో టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు బిల్లు చెంచురామయ్య, ఉమ్మడి వెంకటేశ్వర్లు యాదవ్,నాలి మధు సుధన్ రావు కలిశారు.

## కేంద్ర ప్రభుత్వం తోనే రాష్ట్ర అభివృద్ధి

**పెనుమూరు,ఫిబ్రవరి 26, ప్రజా తీర్పు**



కేంద్ర ప్రభుత్వం తోనే బిజెపితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మండల బిజెపి కన్వీనర్ గుత్త వాసుదేవ నాయుడు అన్నారు, సోమవారం అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా దేశంలో 40 వేల కోట్ల రూపాయలతో 554 రైల్వే స్టేషన్లో 1500 రోడ్డు ఓవర్ బ్రిడ్జిలు నిర్మాణం జరిగింది అన్నారు, అందులో భాగంగానే పెనుమూరు క్రాస్ వద్ద నిర్మించిన మూడు కోట్ల రూపాయలతో నిర్మించిన అండర్ బ్రిడ్జిని వారు ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బిజెపి జీకే చౌదరి, పూతలపట్టు అధ్యక్షులు నరసింహనాయుడు, రైల్వే అధికారులు మధుసూదనయ్య, కోటేశ్వరరావు, శ్రీనివాసులు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### మద్యనిషేధం చేసి ఓట్లు అడుగు తానన్న హామీపై

# మాటతప్పి మడమ తిప్పిన ముఖ్యమంత్రి

**- మాజీ శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్**

**గూడూరు ఫిబ్రవరి 26 ప్రజాతీర్పు**



మద్యనిషేధం చేసి ఓట్లు అడుగు తానన్న హామీపై మాటతప్పి మడమ తిప్పిన ముఖ్యమంత్రి అని మాజీ శాసనసభ్యులు, గూడూరు నియోజకవర్గ అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ అన్నారు. అనంతర్ విలేకర్లతో మాట్లాడుతూ మద్యం రేట్లను 3 రెట్లు పెంచి 57 నెలల పాలన లో సుమారు 2 లక్షలు కోట్ల నాసిరకం మద్యం అమ్మి, వాటి ద్యారా సమకూరిన లక్ష కోట్లు ఆదాయాన్ని తాడేపల్లి ప్యాలెస్ కు తీసుకెళ్ళారు. నాసిరకం మద్యం తాగిన వారిలో దాదాపు 35 లక్షల మంది ఆరోగ్యాలు దెబ్బతిని అనారోగ్యాలతో ఆసుపత్రుల పాలయ్యారు అందులో 30 వేలమంది ప్రాణాలు కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయి. నాసిరకం మద్యం, గంజాయి, డ్రగ్స్ బారిన పడ్డ యువత నిర్వీర్యం అయిపోతున్నారు. నాసిరకం మద్యం వల్ల అత్యాచారాలు,నేరాలు భారీగా పెరిగాయి. రాబోయే 15 ఏళ్ళ పాటు మద్యం ఆదాయం తాకట్టు పెట్టి రూ. 40 వేల కోట్లు అప్పు తెచ్చి తాడేపల్లి ప్యాలెస్ లో దాచుకొన్నారు వైకాపా ప్రభుత్వం రాష్ట్రంలో లక్షల బెల్టు షాపులు, మొబైల్ షాపులు పెట్టించి ప్రజల రక్తమాంసాలతో మద్యం వ్యాపారం చేస్తున్నారు. మద్యం షాపుల్లో నగదు లావాదేవీలు మాత్రమే చేస్తున్నారు. డిజిటల్ పేమెంట్స్ ఎందుకు అనుమతించటం లేదు? అవినీతి కోసమే నగదు పేమెంట్స్ చేస్తున్నారు ఈ నాసిరకం మద్యంలో ఒక్క జగన్ మాత్రమే లక్ష కోట్ల కమిషన్ కొట్టేశారు. మిగితా వైకాపా నేతలు కూడా వేల కోట్ల రూపాయిలు కొట్టేశారు. ఈ నాసిరికం మద్యం పోవాలంటే మహిళల మాంగళ్యాలు మంట కలవకూడదంటే సైకో పోవాలి - చంద్రన్న రావాలి అని అన్నారు.

## రైతులపై కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న నిరంకుశ దాడిని ఖండించిన వామపక్షాలు

**గూడూరు ఫిబ్రవరి 26 ప్రజాతీర్పు**



తిరుపతి జిల్లా గూడూరులో సోమవారం రోజు పాత బస్టాండ్ టవర్ క్లాక్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఢిల్లీ సరిహద్దుల్లో రైతులపై కేంద్ర ప్రభుత్వం జరుగుతున్న నిరంకుశ దాడులను వెంటనే నిలుపుదల చేయాలని, రైతు సంఘాలు, కార్మిక సంఘాల సమన్వయ కమిటీ పిలుపు మేరకు రైతులకు మద్దతుగా వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం రైతు సంఘం నాయకులు జోగి శివకుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ హర్యానా ఢిల్లీ సరిహద్దుల్లో రైతులపై కాల్పులు జరిపి యువ రైతు మరణానికి కారణమైన, హర్యానా పోలీసులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని, డాక్టర్ ఎమ్.యస్.స్వామినాథన్ సిఫారసుల ప్రకారం చట్టం చేయాలని, రైతుల రుణాలు మాఫీ చేయాలని, విద్యుత్ రంగ సంస్కరణలు నిలిపేయాలని, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అమలు చేయాలని, సమగ్ర పంటల భీమా అమలు చేయాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కార్మికుల హక్కులను పునరుద్ధరించాలని, రైతులు పండిస్తున్న అన్ని పంటలకు కనీస మద్దతు ధరల చట్టం కేంద్ర ప్రభుత్వం వెంటనే తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సి. హెచ్ ప్రభాకర్, సి.ఐ.టి.యు పట్టణ అధ్యక్షులు బి.వి.రమణయ్య, కార్యదర్శి యస్.సురేష్, సి.పి.ఐ. నియోజకవర్గ కార్యదర్శి శశి కుమార్, ఎస్కే కాలేషా, ఏంబేటి చంద్రయ్య,బి.చంద్రయ్య, పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చేస్తే కఠినమైన చర్యలు సిడిపిఓ

**చట్టపరంగా కఠిన చర్యలు**

**ఉదయగిరి ఫిబ్రవరి 26 ప్రజా తీర్పు**



బాల్యవివాహాలు జరిపితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఉదయగిరి ఐసిడిఎస్ సిడిపిఓ లావణ్య హెచ్చరించారు. సోమవారం వెంకటరావుపల్లిలో గతంలో బాల్యవివాహం జరిగిన గృహాన్ని ఆమె సందర్శించారు. బాలికకు బాలిక తల్లికి కౌన్సిలింగ్ నిర్వహించారు. చదువుకునే వయసులో పెళ్లిళ్లు జరిపి భవిష్యత్తును పాడు చేయడం సబబు కాదని ఆమె తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే అంగన్వాడీ కార్యకర్తపై ఆశా కార్యకర్తపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామంలో జరిగే ప్రతి విషయంపైఅంగన్వాడి కార్యకర్త అవగాహన కలిగి ఉండాలని వెంటనే సంబంధిత ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని లేదంటే ఇలాంటి వాటిని ప్రోత్సహిస్తున్నట్టే అనుకోవాల్సి వస్తుందని ఆమె స్పష్టం చేశారు. ఈమె వెంట ఐసిడిఎస్ సూపర్వైజర్, వీఆర్వో ఉన్నారు.

# నాయకుడంటే చిరమణ...

**ఓ కార్మిక శక్తిగా ఎదిగిన నాయకుడు చిరమణ సురేష్ బాబు**

**బుచ్చిరెడ్డిపాలెం ఫిబ్రవరి 26 ప్రజా తీర్పు**



బుచ్చి మండలంలో ఓ సాదారణ కార్యకర్తగా ప్రస్థానం మొదలుపెట్టి నేడు ఓ కార్మిక శక్తిగా ఎదిగిన నాయకుడు చిరమణ సురేష్ బాబు బుచ్చి నగరంలో మున్సిపల్ కాంటాక్టర్ గా చిన్నచిన్న పనులు చేస్తూ నేడు బుచ్చిలోనే మూడు వందలకు పైగా కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న యువనాయకుడు చిరమణ సురేష్ బాబు.రాజకీయంగా మండల యువజన విభాగం నాయకుడిగా ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి పాలోవర్ గా ఉంటూ నిరంతరం కొత్త ఆలోచనలతో నూతన రాజకీయ ఒరవడితో అందరి రాజకీయ నాయకులు పార్టీలు తన వైపు చూసేలా చేసుకున్నాడు.అంతేకాక కార్మికుల ఓటు బ్యాంకే కాక అత్యధిక కమ్యూనిటీ ఓటు బ్యాంకు ఉన్న నాయకుడు కూడా చిరమణ సురేష్ అని చెప్పవచ్చు.నేడు అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కొన్ని రాజకియ పార్టీలు చిరమణ సురేష్ ను తమ పార్టీలోకి ఆహ్వానించే దిశగా చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.అయితే చిరమణ సురేష్ మాత్రం నిరాడంబరంగా తనదైన శైలిలో రాజకీయాలు చేస్తూ ఏ పార్టీకి అతీతం కాకుండా వ్యవహరిస్తున్నారు

## వేమిరెడ్డి నివాసంలో మైనార్టీ ప్రధాన కార్యదర్శి



**కోవూరు ఫిబ్రవరి 26 ప్రజా తీర్పు**

నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి మరియు కోవూరు మాజీ శాసనసభ్యులు పోలం రెడ్డి శ్రీనివాసులు రెడ్డి పోతిరెడ్డి పాలెం గ్రామ నాయకులు తిరుమూ రు అశోక్ రెడ్డి పెద్దలు వేమి రెడ్డి ప్రభాకర్ రెడ్డి ని కలవడం జరిగినది. పై కార్యక్రమంలో కోవూరు మండల మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ జహంగీర్ మరియు కోవూరు నియోజకవర్గ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగినది.

## నూతన విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న కావ్య క్రిష్ణారెడ్డి



**బోగోలు ఫిబ్రవరి 26 ప్రజా తీర్పు**

బోగోలు మండలం ఎస్.వి. పాలెం పంచాయతీ వెంకటేశుపాలెం గ్రామం లోని సీతా సమేత కోదండరామస్వామి వారి దేవస్థానంలో సీతా సమేత కోదండరామ స్వామి, లక్ష్మణ స్వామి, ఆంజనేయ స్వామి జీవ ధ్వజం, విమాన శిఖరం పరివార దేవతల నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.. వెంకటేశుపాలెం గ్రామస్తుల ఆహ్వానం మేరకు సోమవారం గ్రామానికి విచ్చేసిన క్రిష్ణారెడ్డి కి ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు.. రామాలయం నందు జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో క్రిష్ణారెడ్డి పాల్గొని ప్రజలందరూ పాడి పంటలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు

## కట్టువపల్లిలో వైసీపీ నేతల అరాచక పర్వం

**ప్రశాంతంగా సాగిపోతున్న బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ అడుగడుగునా రెచ్చగొట్టే ప్రయత్నం**



**మనుబోలు ఫిబ్రవరి 26 ప్రజా తీర్పు**

గడ్డపారతో పొడిచేస్తానంటూ బెదిరింపులు. టీడీపీ నాయకుడు చిన్నాపై దాడి మనుబోలు మండలం కట్టువపల్లిలో టీడీపీ కార్యక్రమం సందర్భంగా వైసీపీ నేతల దుర్మార్గాలను తీవ్రంగా ఖండించిన మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రతిపక్ష పార్టీ నాయకులుగా ఐదేళ్లుగా సర్వేపల్లి నియోజకవర్గంలో తిరుగుతూనే ఉన్నాం ఇప్పటి వరకు వైసీపీ నాయకుల తప్పుడు కేసులు, కక్షసాధింపులు, అక్రమ అరెస్టులు చూస్తూవచ్చాం రోజు మొదటిసారిగా కట్టువపల్లిలో మేం ప్రశాంతంగా ప్రచారం చేసుకుని పోతుండగా నా ఎదురుగా టపాసులు కాల్చే వ్యక్తులను కొట్టారు రాత్రి మా పార్టీ ఫ్లెక్సీలను చించి చెరువులో పడేశారు. ఉదయం మళ్లీ ఫ్లెక్సీలు కట్టినా చించేశారు గుడిలో దండం పెట్టుకుని బయటకు వస్తుంటే గడ్డపార తీసుకుని మాపైకే వచ్చారు మా పార్టీ నాయకుడు మహేంద్ర(చిన్నా) దుస్తులు మార్చుకునేందుకు ఇంటికి వెళితే ఒక్కడినే చేసి దాడికి పాల్పడ్డారు ఇలాంటి పరిస్థితులు సర్వేపల్లి నియోజకవర్గంలో గతంలో ఎప్పుడూ లేవు. ఊళ్లల్లో చిచ్చులు రేపి తగలబెడుతున్నారు కాకాణి రెండో సారి ఎమ్మెల్యేగా ఎన్నికై, వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత 83 మంది బీసీ నేతలను అక్రమ కేసులతో జైలుకు పంపారు ఎస్సీలను సైతం వదలకుండా కక్షసాధింపులకు పాల్పడ్డారు ఒక దళితుడిని, ఇద్దరు ముస్లింలను చంపేసిన సబ్ ఇన్ స్పెక్టర్ పై ఐదేళ్లుగా చర్యలు లేకుండా కాపాడుకుంటూ వస్తున్నాడు కాకాణి నోరు తెరిస్తే దుర్భాషలాడటం, అబద్ధాలు చెప్పడానికే పరిమితమయ్యాడు

## వేమిరెడ్డి దంపతులను మర్యాదపూర్వకంగా కలిసిన కాకర్ల

**ఉదయగిరి**

**ఫిబ్రవరి 26 ప్రజా తీర్పు**



ఉదయగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ , పెద్దలు రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మరియు టి.టి.డి ఢిల్లీ స్థానిక సలహా మండలి చైర్మన్ ప్రశాంతి రెడ్డి లను మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.

## పేదవాడి ఇంటికి సిమెంట్ వితరణ

**ఇంటి నిర్మాణానికి మన ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం**



**ఉదయగిరి ఫిబ్రవరి 26 ప్రజా తీర్పు**

మండల పరిధిలోని కొండయ్యపాలెం పంచాయతీ దుర్గం పల్లి గ్రామానికి చెందిన సింగన బోయిన బాలకేశవులు ఇంటి నిర్మాణానికి మన ఫౌండేషన్ ఆధ్వర్యంలోసోమవారం 10 సిమెంట్ బస్తాలు వితరణగా అందజేశారు. మన ఫౌండేషన్ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి ఏర్పాటుచేసిన సిమెంటు బస్తాలను మన ఫౌండేషన్ సభ్యులు షేక్ హర్షద్ గాజుల బాబుఅందజేశారు.ఎన్నో సామాజిక కార్యక్రమాలకు తోడ్పాటును అందిస్తున్న మన ఫౌండేషన్ పేదవాడి ఇంటి నిర్మాణానికి తన వంతు సాయంగా సిమెంటు బస్తాలు అందజేయడం పై దుర్గం పల్లె వాసులు హర్షణ వ్యక్తం చేశారు.

**ఉపాధి హామీ తనికెల్లో భాగంగా రామతీర్థం, సౌకచెర్ల**

## హామీ పనులపై కూలీలతో డిఆర్పీలు




**విడవలూరు, ఫిబ్రవరి 26 ప్రజా తీర్పు**

మండలంలోని ఉపాధి హామీ తనికెల్లో భాగంగా సోమవారం రామతీర్థం, సౌకచెర్ల గ్రామపంచాయతీలో జరిగిన ఉపాధి హామీ పనులపై కూలీలతో డిఆర్పీలు గ్రామంలో తిరిగి వారి సమస్యలను తెలుసుకొని గ్రామసభ కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీల్లో సక్రమంగా జరుగుతున్నాయని డిఆర్పి లకు ఉపాధి కూలీలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ పి లు పెంచల ప్రసాద్, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు

## కుప్పం జగనన్న సభలో పెనుమూరు వైకాపా నాయకులు



**పెనుమూరు,ఫిబ్రవరి26,ప్రజా తీర్పు,**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సోమవారం మహిళలకు చేయూత బటన్ నొక్కడానికి కుప్పం బహిరంగ సభలో స్థానిక పెనుమూరు మండలం నుంచి రామకృష్ణాపురం పంచాయతీ నుంచి వైకాపా జిల్లా కార్యదర్శి దూది మోహన్ , పెనుమూరు నుంచి మాజీ సర్పంచ్ పెద్దినేని యతేశ్వర నాయుడు, సామి రెడ్డి పల్లి పంచాయతీ సర్పంచ్ ఐ మురళి కుమార్ రెడ్డి, సి ఆర్ కండిగ నుంచి సర్పంచ్ సులోచన పట్టాభి రెడ్డి ఆధ్వర్యంలో కలిగిరి నుంచి సర్పంచ్ ఏం సి డైరెక్టర్ రమేష్ , యాదవ సంఘం మహేష్ తదితరల ఆధ్వర్యంలో మండల నుంచి సుమారు 2000 మంది కుప్పం సభలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా దూది మోహన్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో మరల జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపిటిసి జమున, డిష్ శంకర్, తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనులను పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి దే..

**(మొదటిపేజీ తరువాయి)**

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ గ్రామాలకు సంబంధించి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కే దక్కిందని మంత్రి తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం వృద్ధుల పింఛను అంచలంచలుగా పెంచుకుంటూ జనవరి నుండి రూ 3000/- లు పింఛను గ్రామ వాలెంటీర్ల వ్యవస్థ ద్వారా వారి ముంగిటకే వచ్చే విధంగా ఏర్పాటు చేశారన్నారు. వై . యస్.అర్ పథకం ద్వారా సంఘ బంధాలకు నాలుగు విడతల్లో రుణమాఫీ చేశారన్నారు. వై యస్ ఆర్ చేయూత పథకం 3 విడతలు అమలుపర్చి, 4 వ విడత ఈ నెలలోనే రు.18,750/- లు వంతున మహిళల ఖాతాల్లో నేరుగా జమ చేస్తామన్నారు. 20 సంవత్సరములుగా ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటున్న పేద రైతులకు “దున్నేవాడిదే భూమి” అనే నినాదాన్ని నిజం చేస్తు వారికి సర్వ యాజమాన్య హక్కులు కల్పిస్తూ పట్టాలను పంపిణీ చేశామని, ఇది దేశ చరిత్రలోనే రికార్డు అన్నారు. వ్యవసాయ భూములకు పట్టాలు పంపిణీ చేయడంతో పాటు జగనన్న చేదోడు, వాహన మిత్ర, మత్స్యకార భరోసా, రైతు భరోసా, ఈ బీసీ నేస్తం,అమ్మఒడి, వంటి మరెన్నో పథకాలకు రూపకల్పన చేసి సమర్థవంతంగా అమలు పరచడం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే దక్కిందన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి వారి వారి అర్హతను బట్టి ఏ పథకాలు వర్తిస్తాయో తెలియ చెప్పి ఆ పథకాలు వారికి లభ్యమయ్యే విధంగా చూశామన్నారు సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి సైడ్ కాలువలు, సిమెంట్ రోడ్లు నిర్మించా మని, ప్రతి ఇంటికి రక్షిత నీటి కొళాయిలు ఏర్పాటుకు చర్యలు చేపట్టామన్నారు. గ్రామాలలో ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించామన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలకు పరిష్కార మార్గాలు చూపా మన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించే విధంగా చర్యలు చేపట్టామని, దానితో ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధర కంటే 20 శాతం అధికంగా వెచ్చించి రైతులు లాభపడే విధంగా పుట్టి 23 వేల రూపాయలకు రైతుల వద్ద కొనుగోలు చేస్తున్నారన్నారు. పులికల్లు గ్రామానికి కమ్యూనిటీ హాలు ప్రజలు కోరారని, దానికి వెంటనే 25 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. అదేవిధంగా పర్వతాపురం ప్రాంతానికి మాతమ్మ గుడి నిర్మించమని అడిగారని, దానికి సంబంధించి విధి విధానాలు పూర్తి చేసి టీటీడీ నిధులు 10 లక్షల రూపాయలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ నిచ్చారు. మా కుటుంబాన్ని ఆదరించిన గ్రామాల్లో పులికల్లు గ్రామం కూడా ఒకటని, ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. అంతక ముందు పులికల్లు గ్రామం లో నిర్మిస్తున్న “ జగనన్న ఇళ్లను” మంత్రి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పొదలకూరు తహసిల్దార్ వీర వసంత కుమార్, ఎంపీడీవో మహమ్మద్ రఫీ , జడ్పిటిసి నిర్మలమ్మ, ఎక్స్ ఎంపీటీసీ భారతమ్మ, వైస్ ఎంపీపీ వేణుంబాకం చంద్రశేఖర్ రెడ్డి ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## చైన్ స్నాచింగ్కు పాల్పడ్డ దొంగలు అరెస్ట్.



..స్నాచింగ్ కు పాల్పడ్డ నలుగురు ముద్దాయిలను

**మర్రిపాడు ఫిబ్రవరి 26 ప్రజా తీర్పు**

మర్రిపాడుమండల కేంద్రంలో ఇటీవల రాత్రి సమయంలో చైన్ స్నాచింగ్ కు పాల్పడ్డ నలుగురు ముద్దాయిలను ఎస్సై విశ్వనాధ్ రెడ్డి, పోలీస్ సిబ్బంది సోమవారం ఉదయం చుంచులూరు క్రాస్ రోడ్డు దగ్గర అరెస్ట్ చేశారని ఆత్మకూరు సీఐ వేణు తెలిపారు. సోమవారం పోలీస్ స్టేషన్లో నిర్వహించిన సమావేశంలో ఆయనపత్రికా విలేకరులతో మాట్లాడుతూనలుగురు ముద్దాయిలుకారులో వచ్చి టీ దుకాణం వద్ద ఆపి టీ త్రాగిన అనంతరం మహిళ మెడలో ఉన్న బంగారు చైన్ ను లాక్కొని వెళ్లారు. ముద్దాయిల నుండి నాలుగు సవర్ల ఒక హోండా సిటీ కారు, రెండు ఇనుప రాడ్లు, రెండు రెంచీలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.వీరు రాజమండ్రి పరిసర ప్రాంతాలకు చెందినవారుగా గుర్తించారు. వీరిపై ఆయాజిల్లాల్లో పలు కేసున్నట్లు సీఐ తెలిపారు. చైన్ స్నాచింగ్ కేసును తక్కువ రోజుల్లో సేదించిన ఎస్ఐ విశ్వనాథ్ రెడ్డి, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## “జాతీయ చేతువృత్తుల ఐక్యత పార్టీ” ని ఆదరించండి

చింత గింజల సుబ్రహ్మణ్యం

**పొదలకూరు ఫిబ్రవరి 26 ప్రజా తీర్పు**



కుల వృత్తులు,చేతివృతులు చేసుకుని జీవించే వారు ప్రస్తుత తరుణంలో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో మనందరి కోసం జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ ఏర్పాటు చేయడం జరిగిందని జాతీయ చేతి వృత్తుల ఐక్యత పార్టీ సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చింత గింజల. సుబ్రహ్మణ్యం అన్నారు. సోమవారం ఆయన తన అనుచరులతో కలిసి స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు జరిపించి అనంతరం కరపత్రాలను పంచాయతీ బస్టాండ్లో పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో ఐదు మండలాల్లోకమిటీలు వేశామని,ఈ కమిటీల్లో జాయిన్ అవ్వాలనుకునే వారు తనకు నెంబర్ కు ఫోన్ చేసి, పార్టీలో చేరవచ్చునన్నారు. తన ఫోన్ నెంబరు 94934 52924 కాల్ చేయాలన్నారు.ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న గుర్తింపు కార్డులు చేయించుకుని వాటి ద్వారా మనం సాధించుకోవచ్చునన్నారు. జాతీయ చేతి వృత్తుల ఐక్యత పార్టీకి కేంద్రం ఎన్నికల సంఘం వారు గ్యాస్ సిలిండర్ గుర్తు కేటాయించిదన్నారు. గ్యాస్ సిలిండర్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించవలెనునని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ చేతి వృత్తుల ఐక్యవేదిక నాయకులు దినేష్ చక్రవర్తి, బొమ్మన.సుబ్రహ్మణ్యం, అవ్వారి.శీనయ్య, వెంకట రమణయ్య పాల్గొన్నారు.

# హత్య కేసును చేదించిన పోలీసులు

పోలీసులు పూర్తి వివరాలు వెల్లడించిన నగర డిఎస్పి

**నెల్లూరు ఫిబ్రవరి 26 ప్రజా తీర్పు**



నెల్లూరు రెండో పట్టణ పరిధిలో ని రామచంద్రాపురం వద్ద ఈనెల 18న జరిగిన మాడుపూరు పెంచల ప్రసాద్(35) హత్య కేసును చేదించి, నేరస్తులను అరెస్టు చేసి మీడియా ముందు ప్రవేశపెట్టిన రెండవ నగర పోలీసులు పూర్తి వివరాలు వెల్లడించిన నగర డిఎస్పి శ్రీనివాసులు రెడ్డి,కార్యక్రమంలో పాల్గొన్న 2వ పట్టణ సీఐ బాబీ,ఇతర పోలీసు సిబ్బంది అక్రమ సంబంధం తోనే భర్త మరియు సొంత మేనమామ పెంచలప్రసాద్ ను హత్య చేయించిన బార్య హత్య లో పాల్గొన్న మొత్తం ఎనిమిది మంది ముద్దాయిలు సహకరించిన మృతుని భార్య అత్యంత కిరాతకంగా 25 కత్తిపోట్లతో పెంచల ప్రసాద్ ను నరికి చంపిన ముద్దాయిలు ముద్దాయిలంతా 19 నుండి 21 సంవత్సరాలలోపు వారే. నెల్లూరు నగరంలోని నవాబుపేట రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 18న పెంచల ప్రసాద్ అనే యువకుడ్ని అతని ఇంటిలోనే అత్యంత కిరాతకంగా చంపిన కేసులో దోషులను పట్టుకోవాలని జిల్లా ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు నెల్లూరు నగర డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి సూచనలతో సీఐ బాబి ప్రత్యేక బృందాలుగా ఏర్పడి కేసును లోతుగా దర్యాప్తు చేశారని మృతుడు పెంచిల్ ప్రసాద్ భార్య పొంతన లేని సమాధానం చెప్పడంతో సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితులను పట్టుకుని విచారించి కేసును చేదించినట్టు ఎటువంటి ఆధారాలు లేని కేసును ఆధారాలతో సహా త్వరితగతిన ఛేదించిన నవాబుపేట పోలీస్ స్టేషన్ సిఐ బాబి తో పాటు సిబ్బందిని నగర డిఎస్పి శ్రీనివాసులు రెడ్డి అభినందించారు...

# ఇసుక అక్రమ రవాణా గురించి ఫిర్యాదు చేసిన జనసేన నాయకులు

**నెల్లూరు ఫిబ్రవరి 26 ప్రజా తీర్పు**



జానీ జానీ ఎస్ పప్పా.జగనన్న ఈటింగ్ ఇసుక నో పప్పు. అధికారులు సేయింగ్ నో పప్పా... నదికెళ్లి చూస్తే హ హ..స్పందనలో జనసేన నాయకులు ఇసుక అక్రమ రవాణా గురించి ఫిర్యాదు నెల్లూరు జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరగట్లేదని గతంలో పేపర్ స్టేట్మెంట్లు ఇచ్చిన పెద్ద స్థాయి అధికారులు యంత్రాంగానికి గుర్తు చేస్తూ మినగల్లు ఇసుక రీచ్ లని విజిట్ చేసిన జనసేన నాయకులు ఈ రోజు కలెక్టర్ గారు అందుబాటులోకి లేకపోవడంలో ఇంచార్జ్ కమిషనర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింద్ని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ఈరోజు పేపర్లో 1800 కోట్లు పైన జేపీ కంపెనీకిఫైన్ అనే ప్రకటన చూడటం తో పై చిన్నప్పుడు చదువుకున్న రైమ్ గుర్తొచ్చింది. వైయస్సార్సీపి అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాలనుంచి దాదాపుగా 40 సార్లు ఇసుక అక్రమ రవాణా దోపిడీకి గురవుతుందని పలుమార్లు విన్నవించినా అధికారులు చోద్యం చూస్తున్నారు. కానీ ఇప్పటికీ స్పందించన పరిస్థితి లేదు గత వారంలో పెద్ద స్థాయి అధికారులు జిల్లాలో ఇసుక దోపిడీ జరగడం లేదని ప్రకటించడంతో మినగలు రీచ్ ని విసిట్ చేయగా ఒక ప్రదేశానికి జియో టాగింగ్ ఉందని తెలపగా నాలుగు ప్రదేశాల్లో నది గర్భంలో నాలుగు పెద్ద పెద్ద ట్రైన్లతో 20 ట్రక్కులు, దాదాపుగా 40 50 ట్రాక్టర్లతో ఇసుక అక్రమంగా రవాణా తోవి తరలిస్తున్నారు. మరొక్కసారి ఛాన్స్ ఇస్తే ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం మరింత దోచుకు తింటుంది.నదులు దారులు మళ్ళీ విపత్తులు వలన పల్లెలను ముంచినా... భూగర్భజాల జలాలు కనిపించేటట్టు ఇసుక దోపిడీ జరుగుతున్నందున పక్క పొలాలకు నీరు అందకపోయినా వైయస్సార్సీపీ నాయకులు ఆర్థిక లబ్ధి కోసం విచ్చలవిడిగా దోచుకు తింటూనే ఉన్నారు. ఈరోజు 1800 కోట్ల పైన జెపీ కన్స్ట్రక్షన్ కి మాకు సంబంధం లేదు స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులదే పాపం అంటూ చేతులు దులుపుకుంటుంది. జరగబోయే ప్రకృతి విపత్తులకు అధికార యంత్రాంగం అంత కూడా సాక్షిభూతాలుగా నిలుస్తారు. తెలుగుదేశం,జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థులైన సిటీ నుంచి పొంగూరు నారాయణ రూరల్ నుంచి శ్రీధర్ రెడ్డి ప్రజలతో కుటుంబ సమేతంగా మమేకం అవుతుంటే నెల్లూరు సిటీ నుంచి నమ్మకంతో పది సంవత్సరాలు ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలను అభివృద్ధి మరచి మభ్యపెడుతూ నమ్మి తోడు నడిచిన కార్యకర్తల గౌరవాన్ని కాళ్లకాద పెట్టి బయటకు వెళ్లిపోయాడు.అదేవిధంగా ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆఫీసుల దగ్గర కూర్చొని వెయ్యి కోట్లతో అభివృద్ధి చేస్తానని ప్రగల్భాలు పలుకుతున్నారే కానీ... జరుగుతున్న దోపిడీని గాని ప్రజా సంక్షేమం గురించి గానీ పట్టించుకున్న పరిస్థితి లేదు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వం గెలిచే విధంగా జనసేన తెలుగుదేశం అభ్యర్థులను గెలిపించి ప్రజాసంక్షేమానికి అందరూ నడుము బిగించాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,కాపు సంక్షేమ సేన జిల్లా అధ్యక్షులు సుధామాధవ్,షాజహాన్, ప్రశాంత్ గౌడ్, హేమచంద్ర యాదవ్,వర,బన్నీ, ,మౌనిష్, కేశవ, శ్రీను,ఇషాక్, తదితరులు పాల్గొన్నారు.

# హిందూ దేవాలయాల పవిత్రతను కాపాడండి

(మొదటిపేజీ తరువాయి)

కొళాయిలను, ఆలయ పరిసరాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల జొన్నవాడకు విచ్చేసిన ఒక భక్తుడు ఈ దేవస్థానం మరుగుదొడ్లకు సంబంధించిన కొన్ని ఫోటోలను జతచేస్తూ ఒక ఉత్తరం రాయడం జరిగిందని ఆ ఉత్తరంలో జొన్నవాడ ఆలయ పరిసరాల్లో ఉన్నటువంటి మరుగుదొడ్లు, మంచినీటి కొళాయిలు దయనీయ పరిస్థితుల్లో ఉన్నాయని కనీసం వసతులు కూడా లేక భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,మరీ ముఖ్యంగా మహిళలు స్నానపు గదులకు తలుపులు లేక మరుగుదొడ్లలో నీటి సౌకర్యం లేక తీవ్రఅవస్థలు పడుతున్నారని తెలియజేయడం జరిగిందని, ఆ ఉత్తరాన్ని చూసిన వెంటనే ఇక్కడ స్థానిక మండల అధ్యక్షుడు,పార్టీ నాయకులతో కలిసి ఈ మరుగుదొడ్లను పరిశీలించగా వారు పంపించిన ఫోటోలు వారు చెప్పిన విషయాలు మొత్తం నూటికి నూరుపాళ్ళు అదేవిధంగా ఉండటం చాలా శోచనీయమని. ఈ దేవాలయానికి ధూపదీప నైవేద్యాలకు,ఆలయ నిర్వహణకు దాతలు వ్యవసాయ భూములు గతంలో ఇచ్చారని అదేవిధంగా ప్రస్తుతం హుండీల ద్వారా కొంత నగదు,అదనంగా కొంతమంది భక్తులు భారీ స్థాయిలో విరాళాలు ఇస్తున్నప్పటికీ ఈ దేవాలయం పరిస్థితి ఇంత దయనీయంగా ఉండటం ఆవేదనను కలిగిస్తుందని,అదేవిధంగా ఈ దేవాలయ పరిసరాలలో అన్యమతస్థులు మత మార్పిడికి ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని. ఈ సమస్యలన్నిటి పైన సంబంధిత దేవాలయ ఈ.వో వి.గిరిక్రిష్ణ గారు స్పందించి త్వరితగతిన పరిష్కరించని యెడల నెల్లూరు జిల్లా దేవాదాయ శాఖ కార్యాలయం ఎదుట భారతీయ జనతా పార్టీ ఆందోళనకు సైతం సిద్ధమని హెచ్చరిస్తూ ఈ.వో అందుబాటులో లేనందువలన మరొక ఆలయ అధికారి మోహన్ కి వినతిపత్రంను అందజేశారు.ఈ కార్యక్రమంలో వారి వెంట భా.జ.పా జిల్లా అధికార ప్రతినిధి గంజం.పెంచల ప్రసాద్,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చేవూరు.వినయ్ నారాయణ,జిల్లా కార్యవర్గ సభ్యులు జల్లి.పెంచలయ్య, సన్నపురెడ్డి,అంకిరెడ్డి,మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు షేక్.ఖాసిం,ఓ.బి.సి మోర్చా జిల్లా ఆర్.టి.ఐ సెల్ కన్వీనర్ కీలుకుప్ప.శ్రీనివాసులు,భా.జ.పా నాయకులు మహిమలూరు.ప్రవీణ్ కుమార్,బుచ్చి మండల ఉపాధ్యక్షుడు కొప్పోలు.మస్తానయ్య,యువ మోర్చా మండల ఉపాధ్యక్షుడు నిడిగల్లు.శ్రీధర్ మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హరివిల్లు లో పార్క్ కబ్జా ఈ దారుణానికి వడికట్టిన రాజకీయ నాయకులు

లేఔట్ లో పబ్లిక్ అవసరాలకు వదిలిన స్థలంలో ఒక సామాజిక వర్గం



**బుచ్చిరెడ్డిపాలెం ఫిబ్రవరి 26 ప్రజా తీర్పు**

నగరపాలక పంచాయతీలోని హరివిల్లు లేఔట్ లో పబ్లిక్ అవసరాలకు వదిలిన స్థలంలో ఒక సామాజిక వర్గానికి సంబంధించిన కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయడం సరికాదని అక్కడ ప్రజలు నిరసన చేశారు. హరివిల్లు లేఔటు ఏర్పాటు చేసినప్పుడు ఆ లేఔట్ లో స్థలాలు కొన్న వారందరికీ యాజమాన్యం పబ్లిక్ స్థలం కేటాయించిందని వారు తెలిపారు. 75 సెంట్లు పబ్లిక్ స్థలం కేటాయించగా అందులో పాఠశాల, లేదా పార్కు, లేదా ఏదైనా దేవాలయం నిర్మాణం చేసుకోవాలి తప్ప, ఒక సామాజివర్గానికి చెందిన వారికోసం కమ్యూనిటీ హాలు కేటాయించడం ఎంతవరకు న్యాయమని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అక్కడ కమ్యూనిటీ హాలు కడితే అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్, ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని వారు తెలిపారు తెలిపారు.ఈ లేఔట్ లో అన్ని సామాజిక వర్గాలకు సంబంధించిన వారు ఉన్నారు.కేవలం ఒక్కరికి కేటాయించడం సరికాదని హితవు పలికారు